

1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
8 పేజీలు | మంగళవారం | నవంబర్ 07,2023 | www.navatelangana.com

గద్వాల చరిత్ర చాలా గొప్పది

- ధరణిని తీసేస్తామన్న వాళ్ళని బంగాళాఖాతంలో కలపాలి
- రాష్ట్రానికి ఒక్క మెడికల్ కాలేజ్ ఇచ్చారా
- బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని ఆశీర్వదించండి: సీఎం కేసీఆర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల చరిత్ర చాలా గొప్పదని, గద్వాలను గబ్బుపట్టించిన గబ్బునాయాళ్లు ఎవరు అంటూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రతిపక్షాలపై ధ్వజమెత్తారు. గద్వాలలో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించారు.ఈ సందర్భంగా బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. సభలో సీఎం మాట్లాడుతూ.. 'ప్రపంచంలో ఉండే అష్టాదశ శక్తి పీఠాల్లో మన జోగులాంబ తల్లి దేవాలయం ఓ శక్తిపీఠం. అందుకే జిల్లాకు జోగులాంబ గద్వాల జిల్లా అని పేరుపెట్టుకున్నాం. జిల్లా పేరు అనుకున్నప్పుడుల్లా అమ్మవారిని స్మరించుకున్నట్లు అవుతుందన్నారు. ఆ పేరు పెట్టుకున్నాం. గద్వాల చరిత్ర చాలా గొప్పది. ఈ గద్వాల ఊరుపేరే బయటి ప్రపంచంలో మాట్లాడితే విద్వత్ గద్వాల అని మాట్లాడేది. ప్రసిద్ధిగాంచిన తిరుపతి వెంకటకవులను ఈ సంస్థానంలో సన్మానించిన ఘనత చరిత్ర ఉన్నది గద్వాల. ఇంత వరకు బాగేనే ఉంది. గద్వాలను గబ్బుపట్టించిన గబ్బుపట్టించిన గబ్బునాయాళ్లు ఎవరు? సీఎం కేసీఆర్ ప్రశ్నించారు.నేను ఒక్కటే



మనవి చేస్తున్నాం.,ఎలక్షన్లు వస్తయ్ పోతయ్. ఎట్ల 30 తారీఖున ఓట్లు పడుతయ్ ఎవరో ఒకరు గెలవాలి. ఇది జరిగేదే. మూడు పార్టీల నుంచి ముగ్గురు నిలబడుతరు. ఇంకా ఎవరైనా ఇండిపెండెంట్‌గా ఉంటరు కావొచ్చు. బీఆర్ఎస్ తరఫున మన కృష్ణమోహన్‌రెడ్డి ఉన్నడు. కాంగ్రెస్‌కు ఎవరో ఒకాయన ఉంటడు. బీజేపీకి ఎవరో ఒకరు వస్తరు. ఇక్కడ నిలబడ్డ అభ్యర్థుల గుణం, గణం చూడాలన్నారు. ఎలాంటి వ్యక్తులు, మంచేంది.. చెడేంది అన్నది చూడాలన్నారు.. కృష్ణమోహన్‌రెడ్డి వెనుక బీఆర్ఎస్ పార్టీ ఉన్నదన్నారు.

'ఆ పార్టీల చరిత్రను ప్రజలు చూడాలి



ప్రజాస్వామ్యంలో ఆ పరిణితి, విచక్షణా జ్ఞానం ఓటర్లకు రావాలి. ఆ పార్టీ నడవడిక ఎలాంటిది ? రైతుల గురించి ఏం చేస్తారు ? పేద ప్రజల గురించి ఏం చేస్తారు ? ఏం ఆలోచన చేస్తారు? రాష్ట్రాన్ని ప్రగతిపథంలో తీసుకుపోయేందుకు ఏం వ్యూహాలు చేస్తార అనే ఆలోచన చేయాలి. పార్టీల చరిత్రలన్నీ మీ ముందున్నయ్. కాంగ్రెస్ పార్టీ ఎన్ని దశాబ్దాలు పరిపాలించిందో మీకు చెప్పాల్సిన అవసరం లేదు. చరిత్రంతా మీకు తెలుసు. బీఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాలన ఎలా ఉందో.. ఈ పార్టీ ఎందుకు పుట్టిందో మీకు తెలుసన్నారు. తెలంగాణపై పెత్తనం.. పచ్చబడ్డ రాష్ట్రాన్ని మళ్లీ కరగనాకేందుకే కాంగ్రెస్ ఆరాటమని సీఎం కేసీఆర్ మండిపడ్డారు. గద్వాల ప్రజా ఆశీర్వాద సభలో బీజేపీ, కాంగ్రెస్‌పై ఆయన మండిపడ్డారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'బీజేపీ నుంచి నోరుపెట్టుకొని వస్తున్నరు. 157 మెడికల్ కాలేలు దేశంలో కడితే.. మనకు ఒక్క మెడికల్ కాలేజీ ఇయ్యలే. చట్టం ఉన్నది. కొత్త జిల్లాలకు నవోదయ పాఠశాల ఇవ్వాలి. నేను నూరు ఉత్తరాలు రాసిన నరేంద్ర మోదీకి. ఒక్క పాఠశాల కూడా ఇయ్యలే. మాకు వస్తే గద్వాలకు నవోదయ పాఠశాల వస్తుండే. ఒక్క మెడికల్ కాలేజీ, నవోదయ పాఠశాల ఇవ్వనటువంటి బీజేపీకి పార్టీకి ఓటు ఎందుకు వేయాలి' అంటూ ప్రశ్నించారు. దయచేసి ఆలోచించి గద్వాల అభివద్ధి కోసం అనుక్షణం తపించే వ్యక్తి కృష్ణమోహన్‌రెడ్డి. మంచి పట్టున్న నాయకుడు. ఆయనను గతంలో కంటే పదివేల మెజారిటీ ఇచ్చి బ్రహ్మాండంగా గెలిపించాలని సీఎం కేసీఆర్ కోరారు.





ఎన్నికల ఖర్చు పకడ్బందీగా లెక్కించాలి

ఎన్నికల వ్యయ పరిశీలకులు రాజేంద్ర సింగ్

వనపర్తి : అభ్యర్థుల ఎన్నికల ఖర్చు పకడ్బందీగా లెక్కించాలనీ వనపర్తి నియోజకవర్గం ఎన్నికల వ్యయ పరిశీలకులు రాజేంద్ర సింగ్ సూచి ంచారు. సోమవారం ఉదయం ఐడీఒసి లోని అకౌంటింగ్ హాల్లో ఎన్నికల వ్యయ కమిటీ, యంసియంసి. కమిటీతో సమీక్ష నిర్వ హించారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి రాజ కీయ పార్టీలు అనేక మార్గాలు అన్వేషి స్తుంటా యని, ఎప్పటికప్పుడు డేగ కళ్ళతో పరిశీలిస్తూ ప్రలోభాలను పసిగట్టి అరిగట్టాలని సూచి ంచారు. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహి ంచేందుకు గట్టి ప్రయత్నాలు చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ మాట్లాడుతూ జిల్లాలో



ఇప్పటి వరకు పకడ్బందీగా ఎన్ఫోర్స్మెంట్ తనిఖీలు నిర్వహించడం జరుగుచున్నదని, ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మరిత పకడ్బందీగా తనిఖీలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆడిట్ అధికారి శ్రీనివాస్, డిపిఆర్. ఒ సీతారామ్, సహాయ వ్యయ అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో 10 ఫిర్యాదులు

జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

నవతెలంగాణ- కందనూలు

ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 10 ఫిర్యాదు దారులు వచ్చారు. ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ



గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఐపీఎస్ స్వయంగా మాట్లాడి వారి సమస్య లను అడిగి తెలుసుకుని సంబంధిత పోలీసు అధి కారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు.

ఎన్నికల పండుగ...ఉపాధి నిండుగా

- 80 వేల ఓట్లు.... 80 కోట్ల ఖర్చు
- లీడర్లు, కార్యకర్తలు మధ్య కండువాళ్ళ కలవరం
- 24 రోజుల్లో విందు మందు తో ఓటర్లను ఆకర్షించేందుకు లీడర్లు రెడీ
- కనిపించని రసీదుల ఖర్చుపై నిఘా ఏది ?





ఒక్క ఓటు 5 ఏండ్ల జీవితం.... ఒక ఓటు మనిషి కష్ట సుఖాలను తేల్చేది... ఒక ఓటు ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఆయుధం... ఓటు అమ్ముకునే వాడు గాడిద.... బ్యానర్లు, తనికెళ్ళకే పరిమితమైన ఎన్నికల అధికారులు. 80 వేల ఓట్ల గెలుపు కోసం ప్రధాన 3 రాజకీయ పార్టీలు 80 కోట్లు ఖర్చు చేస్తున్నారని కార్యకర్తలు ప్రజలు చర్చించుకుంటున్న నేపథ్యంలో ప్రత్యేక కథనం. మహబూబ్ నగర్ నియోజకవర్గం ఉమ్మడి జిల్లాకు కేంద్ర బిందు. 14 నియోజకవర్గాలలో బడా లీడర్లు నివాసం హైదరాబాదు తర్వాత ఇక్కడే ఉన్నారు. ఎన్నికల సంఘం లెక్కప్రకారం ఇప్పటివరకు 2,43,367 ఓట్లు ఉన్నాయి. కొత్తగా దాదాపు 2000 ఓట్లు చేరే అవకాశం ఉన్నది. గత ఎన్నికలలో కూడా 70% ఓట్లు మాత్రమే పోల్ అయింది. ఈసారి కూడా దాదాపుగా అంతే పోలయ్యే అవకాశం ఉండవచ్చును. 2019 ఎన్నికలలో బీఎస్పీ, టిడిపి అభ్యర్థికి కలిపి సగం ఓట్లు వస్తే టిఆర్ఎస్ అభ్యర్థికి రెండు ఇంతలా ఓట్లు వచ్చాయి. ఈ ఎన్నికల్లో ప్రధానంగా బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య పోటీ ఉండే అవకాశం ఉన్నది.

వార్తలు మధ్య పేజీలో...

నవతెలంగాణ- మహబూబ్ నగర్

c m y k

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
మహబూబ్‌నగర్
మంగళవారం | నవంబర్ 7,2023 | www.navatelangana.com

వీవోఏలకు పూర్తిస్థాయిలో వేతనాలు చెల్లించాలి : సీఐటీయూ



మహబూబ్‌నగర్ : జిల్లాలో పనిచేస్తున్న వీవోఏలకు పూర్తిస్థాయిలో వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. సోమవారం డీఆర్డీఏ పీడీ, ఇన్చార్జి అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య కు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి వీవోఏ ఉద్యో గుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంజుల, రమేష్ రామ్మూర్తిలు కలిసి పూర్తిస్థాయి వేతనాలు చెల్లించాలని వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ,గ్రేడింగ్ సక్రమంగా ఇవ్వకుండా జీతాలు తక్కువగా వేసిన సీసీలు ,ఏపీఎం లపై చర్యలు తీసుకోవాలని, సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలని కోరారు. వీవోఏలు కష్టపడి పనిచేస్తున్నారని సమ్మెలో ఉన్న ,వారు పని చేశారని పూర్తిస్థాయి వేతనాలు వేయిస్తానని, వీవోఏలు ఆందోళనకు గురికావద్దని, కచ్చితంగా పూర్తిస్థాయి వేతనాలు వేయిస్తానని అదనపు కలెక్టర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. జిల్లాలో ఒక్కొక్క మండలంలో ఒక రకంగా వేతనాలు వేశారని వివరించగా వాటిని సవరించి అందరికీ న్యాయం చేస్తానని చెప్పారు. దీంతో నాయకులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

ఇంటింటికీ బీఆర్ఎస్



బాలానగర్ : అసెంబ్లీ ఎన్నిక లు దగ్గర పడుతున్న దృష్ట్యా జడ్చర్ల బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లక్ష్మారెడ్డి ఆదేశానుసారం బాలా నగర్ మండలంలోని నందారం గ్రామ ంలో మండల నాయకులు సోమ వారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఇంట ఉన్నాయని, చేసిన అభివృద్ధి పనులను చూసి కారు గుర్తుకే ఓటు వేయాలని , మళ్లీ లక్ష్మారెడ్డి ఎమ్మెల్యేగా కె చంద్రశేఖర రావు ముఖ్యమంత్రి అయితే మిగిలిపోయిన పనులన్నీ పూర్తవుతాయని జిల్లా గిరిజన నాయకుడు లక్ష్మణ్ నాయక్ అన్నారు. ప్రభుత్వం ఇప్పటికే రైతులకు 24 గంటలు ఇంటింటికీ ఇచ్చి దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా ముందుకు సాగుతుందని అన్నారు. మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షుడు వెంకట చారి మాజీ సింగల్ విండో చైర్మన్ వెంకట్రావు గౌడ్, చినరవెల్లి మాజీ సర్పంచ్గా శ్రీనివాస్ గౌడ్ ,ఏఎంసీ మాజీ డైరెక్టర్ మల్లేష్ ,సర్పంచ్, వివిధ గ్రామాలకు చెందిన పార్టీ కార్యకర్తలు, అభిమానులు ప్రచారంలో పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

మహబూబ్ నగర్ : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం కార్మికులకు పెండింగ్లో ఉన్న 3 నెలల బకాయిలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి కోరారు. సోమ వారం వంట నిర్వహణ సంఘం ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ కార్యాల యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు జీతాలు ఇవ్వడం లేదని, పైగా అప్పులు చేసి మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్న వంట నిర్వహణ ఖర్చులు కూరగాయల బిల్లులు మూడు నెలలుగా పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్ష ,కార్యదర్శులు అరుణమ్మ ,సిద్ధమ్మ తదితరులు పాల్గొన్నారు.

మన్సూర్‌పల్లి గ్రామాన్ని సందర్శించాలి



గండీడ్ : ఎస్సీ చట్టాలను సక్రమంగా అమలు చేయకుండా దళితు లను అవ మాన పరుస్తున్న మన్సూర్‌పల్లి గ్రామంలో హత్యకు గురైన దళిత కుటుంబానికి చెందిన గోవిందు కుటుంబాన్ని సంద ర్శించని తహసీల్దార్, డీ ప్యూటీ తహసీల్దార్‌లపై చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కురుమయ్య, బీఎస్పీ జిల్లా ఇన్చార్జ్ శ్రీనివాసులు, జిల్లా అంబేద్కర్ సంఘ అధ్యక్షుడు బోరు కృష్ణయ్యలు మాట్లా డుతూ మండలంలోని మన్సూర్ పల్లి గ్రామంలో దళిత కుటుం బానికి చెందిన గోవిందుడి హత్య జరిగి నేటికీ 12 రోజులు కావస్తున్న జిల్లా అధికారులు గ్రామాన్ని సందర్శించక పోవడం బాధాకరమని, బాధిత కుటుంబాన్ని ఆదుకోవడంతో పాటు నిందితులపై కఠిన చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పాలమూరు జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు దోమ వెంకట్, కుల వివక్ష పోరాట సంఘం మండల అధ్యక్షుడు కర్రే మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాధ్యక్షుడిగా రమేష్



రాజాపూర్ : రాజాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రమేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూత నంగా ఎన్నికైన గ్రామా ధ్యక్షుడు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మూడో సారి నియమించిన రాజాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తెర కృష్ణయ్యకి, తన ఎన్నికకు సహకరించిన జిల్లా , అసెంబ్లీ కార్యదర్శులకు, రాజాపూర్ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులకు ,యువ నాయకులుకు ప్రతి ఒక్కరికి, పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు, విధేయుడి నై, కాంగ్రెస్ పార్టీ బలోపేతనికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టొద్దు

- గురువుల ప్రతిష్ట దెబ్బతీస్తున్న లీడర్లు
- కాంగ్రెస్ అధికారప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డి



నవ తెలంగాణ మహబూబ్ నగర్

ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు ఏనాడు ప్రభుత్వాలపై ఒత్తిడీ పెంచి పరిష్కరించని నాయకులు ఎన్నికలు వస్తేనే మందు, విందుకు గెట్ టుగెదర్ల పేరుతో మభ్యపెడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ ఆత్మ గౌరవాలు తాకట్టు పెట్టొద్దు అని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తెలంగాణ పీఆర్టీయూ వ్యవస్థాపక అధ్యక్షులు గాలి హర్షవర్ధన్ రెడ్డి కోరారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2011 లో 40 రోజుల పాటు సకల జనుల సమ్మెకు చెల్లించిన పాలక ప్రభుత్వాలు ఉద్యోగుల పట్ల కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ గౌరవం ఇచ్చారని తెలి పారు. తెలంగాణ ఉద్యమంలో నేటికీ పాలకులు ఉద్యోగుల పాత్ర మరువలేం అంటూనే 10ఏళ్ల కాలంలో పీఆర్సీ, ఐ ఆర్, బదిలీలు, పదోన్నతులు విషయంలో దేశంలో ఎక్కడ లేని విధంగా అన్యాయం చేశారని ఆరోపించారు. డ్యూటీలు ఎగ్గొట్టి వారి స్వార్థ ప్రయోజన కోసం ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు రాజకీయ పార్టీలు ఇచ్చే తాయిలాలకు కక్కుర్తిపడి గెట్ గెదర్‌లు ఏర్పాటు చేయడం అన్యాయ మని ఆ రోపించారు. రెండు రోజుల క్రితం నల్గొండ జిల్లాలో ఒక ఉపాధ్యాయ సంఘం నాయకులు ఊరు చివరలో ఒక ఫంక్షన్ హాల్లో ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన ఇలాంటి కార్యక్రమంలో పోలీసులు వీడియోలు తీసి ఎన్నికల కమిషన్కి ఫిర్యాదు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పటికైనా ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకుల ప్రలోభాలకు గురికావద్దని మన హక్కులు ఏ ప్రభుత్వ పాలనలో సాధ్యమైతవో ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. పార్టీల నాయకుల ముందు భజనలు చేస్తూ సొంత ప్రయోజనాలు పొందుతున్న నాయకులు గురువుల ప్రతిష్టా దెబ్బతీయొద్దని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో అధికార పార్టీ చేసిన అన్యాయాన్ని మర్చి పోవద్దని కాంగ్రెస్ పాలనలో లబ్ధి పొందిన అనేకమంది ఉద్యోగ, ఉపాధ్యాయులు నేటికీ ఉన్నారని, వారందరూ ఆలోచించి కాంగ్రెస్‌కి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో మీడియా సెల్ కన్వీనర్ సి జె బెనహర్, మాజీ కౌన్సిలర్ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

దిగుబడి లేక' రైతన్న'దిగులు

- ప్రతి రైతు ఆవేదన
- బాలానగర్‌ను కరువు మండలంగా ప్రకటించాలి



నవతెలంగాణ బాలానగర్

ఈ ఖరీఫ్ సీజన్లో రైతులు వర్షా ఆధారానికి ఆధారపడిన రైతులు వర్షాలు అధికంగా వస్తాయని నెపంతో తుంమ్మురు వర్షానికి విత్తనాలు అధిక ధరలకు విత్తనాలు తెచ్చి సాగుచేసిన రైతన్నలకు పెట్టిన పెట్టుబడి కూడా గిట్టుబాటు కాకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. రైతులు ఈ సంవత్సరం అధికంగా వర్షాలు కురుస్తాయని మొక్కజొన్న జొన్న, కంది, పత్తి, వేరుశనగ పంటలు అధిక ధరలకు తెచ్చి సాగు చేసిన ప్పటికీ వర్షాలు ఆశించినంత కొరియకపోవటంతో రై తులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే కొంతమంది రైతులు మొక్కజొన్నను పశువులకు మేతగా వాడు కున్నారు. పత్తి రైతులు ఎదుకకపోవటం దిగుబడి రాకపో వడంతో పెట్టిన పెట్టుబడి వెళ్తుందో లేదోనని ఆందోళన చెందుతున్నారు బాలానగర్ మండలంలో 37 గ్రామపంచాయతీలలో రైతులు అధికంగా వర్షాధారాన్ని పంటలకు ఆధారపడి పంటలను సాగు చేశారు కేవలం రైతులు వరి సాగు చేశారు వరి తప్ప మిగతా పంటలు చేతులకు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు బాలానగర్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని రైతులు కోరారు.



రేవంత్ రెడ్డిని కలిసిన బెక్కరి మధు

మహబూబ్‌నగర్ : కొడంగల్ నియోజకవర్గంలో నామినేషన్ వేయడానికి వచ్చిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిని మహబూబ్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బెక్కరి మధుసూదన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం కొడంగల్ నియోజకవర్గంలో ఆయనతో కలిసి మహబూబ్‌నగర్ రాజకీయ విషయాలు చర్చించినట్లు తెలిపారు. మాజీ ఎ మ్మెల్సీ జగదీశ్వర్ రెడ్డి అల్లుడు పట్టణంలో గట్టిపట్టున్న బెక్కరి మధుసూదన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీనివాసరెడ్డి గెలుపు కోసం కృషి చేస్తానని పేర్కొన్నట్లు తెలిపారు.

నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జనంపల్లి అనిరుధ్ రెడ్డి

జడ్చర్ల: జడ్చర్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా జనంపల్లి అనిరుధ్‌రెడ్డి సోమవారం ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. సాయంత్రం 3గంటలకు నామినేషన్ దాఖలును రిటర్నింగ్ ఆఫీసర్‌కు అందజేశారు.



కుచ్చర్కల్‌లో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



రాజాపూర్ : మండలంలోని కుచర్కల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో యువ నేత చించోడ్ అభిమన్య రెడ్డి పాల్గొని నూతనంగా ప్రకటించిన మేనిఫెస్టో లోని అనేక సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకే ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపి ంచాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపి స్తామని తెలిపారు. కార్యక్రమంలో బీ ఆర్ఎస్ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
గద్వాల,నారాయణపేట
మంగళవారం | నవంబర్ 07,2023 | www.navatelangana.com

కాంగ్రెస్‌లో చేరిక



గట్టు : మండలంలోని చాగదొణ, కొత్తపల్లి గ్రామ మల్లిఖార్జున స్వామి, తాజా సర్పంచ్ ఇంజమ్మ, మాజీ ఎంపీటీసీలు పద్మ శంకర్‌గౌడ్, బుడ్డప్ప, మాజీ సర్పంచ్ శంకరన్న, ఈదప్ప తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రహ్లాద రావులతో పాటు బీఆర్ఎస్, బీజేపీ నాయ కులు 200 మందితో కలిసి కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ గత ఎన్నికలలో బీఆర్ఎస్ గట్టు ప్రాంతానికి ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, పేదల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని గ్రహించి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, రాజశేఖరరెడ్డి,శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశీర్వాద సభకు..
తరలిన నాయకులు, కార్యకర్తలు



ఊట్కూర్ : మక్తల్ పట్టణంలో సోమవారం నిర్వహించిన కేసీఆర్ నిర్వహించే ప్రజాశీర్వాద సభకు మండలం నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బ్యాండ్ బాజాలతో ప్రత్యేక వాహనాలలో బయలుదేరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు ఖాయ మని, మక్తల్‌లో చిట్టెం రామ్మోహన్‌రెడ్డి గెలుపు ఖాయ మని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

గట్టు : గద్వాలలో జరిగే సీఎం చంద్రశేఖర్‌రావు ప్రజా ఆశీర్వాద



సభకు భారీ ఎత్తున బీఆర్ఎస్ గట్టు జెడ్పీటీసీ బస్సు శ్యామల నాయుడు ఆధ్వర్యంలో నాయ కులు, కార్యకర్తలు గద్వాలకు బయలుదేరారు . వారితో పాటు గట్టు మండలంలోని ఉన్న గ్రామాలు సర్పంచులు ఎంపిటిసిలు ఎంపీపీ టిఆర్ఎస్ కార్యకర్తలు మహిళలు పెద్దలు యువకులు, భారీ ఎత్తున గట్టు మండలం నుంచి గద్వాలకు బహిరంగ సభకు వెళ్లారు.

అరెస్టు చేయడం సిగ్గుచేటు

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి రవినాయుడు

గట్టు : గద్వాల నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ పర్యటన సందర్భంగా మమ్మల్ని ముందస్తు అరెస్టు చేసి, సభలు నిర్వహించుకోవడం సిగ్గుచేటని జాతీయ కాంగ్రెస్ కేకేసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి రవినాయుడు అన్నారు. అర్ధరాత్రి ఆయన్ని పోలీసులు అరెస్టు చేసి,గట్టు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా రవి నాయుడు మాట్లా డారు. సోమవారం గద్వాల్ జిల్లాకు విచ్చేసిన తెలంగాణ సీఎం కేసీఆర్ గద్వాల జిల్లా అభివృద్ధి ఎక్కడ జరిగిందో చూపించాలని, తర్వాతే గద్వాల్‌లో అడుగు పెట్టాలని డిమాండ్ చేశారు. జోగులాంబ గద్వాల జిల్లా ఆసియా ఖండంలో అక్షరశాతం వెనకబడిన జిల్లాగా పేరుగాంచిన ఈ జిల్లాకి సరైన ఉపాధ్యాయులు లేక విద్యార్థులను చదువుకు దూరం చేస్తున్న ఆయన ఏ ముఖం పెట్టుకొని గద్వాల జిల్లాకు వచ్చి ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు.



కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- నారాయణపేట నియోజకవర్గ ఇన్‌చార్జీ కుంభం శివకుమార్‌రెడ్డి



మరికల్ : కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం అని నారాయణపేట నియోజకవర్గ ఇన్‌చార్జీ కుంభం శివకుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరికల జోరుగా కొనసాగుతుంది. మండలంలోని ఇబ్రహీంపట్నంలో 15 మంది, రాకొండ, పూసలపాడు గ్రామాల్లో 100 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇబ్రహీంపట్నంలో సీనియర్ నాయకులు సత్యనారాయణ, రాకొండ సర్పంచ్ రాజు, జయసింహారెడ్డి, మాజీ సర్పంచ్ నరహరి ఆధ్వర్యంలో నారాయణపేట కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ కుంభం శివకుమార్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ కం డువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కె. శివకు మార్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బడుగు, బలహీన, అల్ప సంఖ్యాక వర్గాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని అన్నారు.కార్యకర్తలు ఐక్యంగా నారాయణపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పర్ణికా రెడ్డినీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇబ్రహీ ం పట్నం కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు దూల శ్రీనివాసులు, పొడవు నాగరాజు, ఎం జనార్ధన్, కే చందు రెడ్డి, లొడ్డ వెంకటయ్య,లోడ్డ శేఖర్,బుడ్డ రాములు, శ్రీపురం శీను, తదితరులు కాంగ్రెస్‌లో చే రారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బీ. వీరన్న, నారా యణపేట ఓబీసీ సెల్ అధ్యక్షులు గొల్ల కృష్ణయ్య, మరికల్ పట్టణ అధ్యక్షులు కే హరీష్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు గుప చెన్నయ్య , మరికల్ మండల యూత్ అధ్యక్షులు అంజిరెడ్డి, సీనియర్ నాయకులు టైసన్ రఘు, బొంత మొగులయ్య, మల్లేష్, సోషల్ మీడియా అధ్య క్షులు జంగిడి ఆంజనేయులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



మరికల్‌లో ఇంటింటి ప్రచారం

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ. ఆంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి, జె మల్లయ్య ఆధ్వర్యంలో సోమవారం హరిజనవాడ, గుండెగేరి, అశోక్ నగర్, దత్తు నగర్, గజ్జలమ్మ గడ్డ, పాత కురువ గేరి తదితర వీధులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పర్ణిక రెడ్డికి ఓటేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతినెల రూ.2500, ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, రూ.500లకే సిలిండర్, రైతు భరోసా ప్రతి ఏటా రూ.15000, కౌలు రైతులకు రూ.12000, వ్యవసాయ కూలీలకు వరి పంటకు 500 బోనస్ , 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, రూ.5 లక్షలు, ఉద్యమకారులకు రూ.250 చదరపు గజాల ఇంటి స్థలం కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. యువ వికాసం పథకం విద్యార్థులకు రూ. 5 లక్షల విద్య భరోసా కార్డు,ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూలు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. చేయూత పథకం కింద నెలవారి పింఛన్ రూ.4000, రూ.10 లక్షల ఆరోగ్య శ్రీ బీమా, అమలు చేస్తామన్నారు. ఎలిగేండ్ల ,అప్పంపల్లిలో కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు దామోదర్ రెడ్డి , మోహన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నారాయణపేట ఓబీసీ సెల్ అధ్యక్షులు గొల్ల కృష్ణయ్య , మరికల్ పట్టణ అధ్యక్షులు కే హరీష్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు గుప చెన్నయ్య, మరికల్ యూత్ మండల అధ్యక్షులు అంజిరెడ్డి, రఘు టైసన్, బొంత మొగులయ్య, జీ. గోవర్ధన్, మల్లేష్ , సోషల్ మీడియా అధ్యక్షులు జంగిడి ఆంజనేయులు, రామలింగప్ప, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

విద్య, వైద్యం, సంక్షేమం కోసం పోరాటం చేద్దాం

- ఎస్డీఎఫ్ కో - కన్వీనర్ తెలంగాణ ఉద్యమ నేత సంగంరెడ్డి పృథ్వీరాజ్ యాదవ్



గట్టు : మండలంలో విద్య, వై ద్యం, అభివృద్ధి , సంక్షేమం కోసం పోరాటం చేద్దామని ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని ఇందు వాసి గ్రామంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్‌కి మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచారం కార్యక్రమానికి ముఖ్య అతి థిగా తెలంగాణ క్రాంతిదళ్ రాష్ట్ర అధ్యక్షులు, ఎస్డీఎఫ్ కో - కన్వీనర్ తెలంగాణ ఉద్యమ నేత డాక్టర్. సంగంరెడ్డి పృథ్వీరాజ్ యాదవ్ , జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్డీఎఫ్ కో - కన్వీనర్ తెలంగాణ ఉద్యమ నేత డాక్టర్. సంగంరెడ్డి పృథ్వీరాజ్ యా దవ్ మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గంలో ఆత్మగౌరవం, విద్య, వై ద్యం, అభివృద్ధి , సంక్షేమం కోసం పోరాటం చేద్దామని పిలు పుని చ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో నడిగడ్డలో గర్జించే సింహాన్ని గెలిపించుకుందామని అన్నారు. గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్ ఈ ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తారని , నడిగడ్డ ప్రజలు బహుజన నాయకుడికి అవకాశం ఇస్తే గద్వాల కోటపైన బహుజన జండా ఎగురవేసి గద్వాల అభివృద్ధికి బంగారు బాటలు వేసుకుందామని ఆకాంక్షించారు. ఎన్నికల్లో బంగ్లా కుటుంబానికి ఓటుతో బుద్ధి చెప్పాలని సూచించారు. ఈ సందర్భంగా నడిగడ్డ ప్రజలు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పో రాట సమితి గట్టు మండల అధ్యక్షుడు బలరాం నాయుడు, ఉపా ధ్యక్షుడు దయాకర్, కార్యదర్శి నరేష్,ఆయా మండల, గ్రామ నాయ కులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



ఊట్కూర్ మండలంలో ..
కురిసిన వర్షం

ఊట్కూర్ : మండలంలోని చిన్నపొర్ల, పెద్దపొర్ల తదితర గ్రామాల్లో సోమవారం మధ్యాహ్నం వర్షం కురిసింది. రోడ్లపైకి వర్షపు నీరు చేరాయి.. మరోపక్క పత్తి పొలాలకు కురిసిన వర్షంతో నష్టం వాటిల్లుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం పత్తి పొలాల్లో పనులు కొనసాగుతున్నాయి.. అకాల వర్షం కురియడంతో పత్తి నాని ఏరేందుకు రాని పరిస్థితి ఏర్పడిందని రైతులు పేర్కొం టున్నారు. పొలాల్లోనే పత్తి ఉండడంతో పత్తి నాని ముద్దగా మారు తుందని, దీంతో ఆర్థికంగా తీవ్ర నష్టం వాలుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నవతెలంగాణ

ఎన్నికల పండుగ...ఉపాధి నిండుగా

- 80 వేల ఓట్లు.... 80 కోట్ల ఖర్చు
- లీడర్లు, కార్యకర్తలు మధ్య కండువాళ్ళ కలవరం
- 24 రోజుల్లో విందు మందుతో ఓటర్లను ఆకర్షించేందుకు లీడర్లు రెడీ
- కనిపించని రసీదుల ఖర్చుపై నిఘా ఏది ?





ఒక్క ఓటు ఐదేండ్ల జీవితం.... ఒక ఓటు మనిషి కష్ట సుఖాలను తేల్చేది... ఒక ఓటు ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఆయుధం... ఓటు అమ్ముకునే వాడు గాడిద.... బ్యానర్లు, తనికెళ్ళకే పరిమితమైన ఎన్నికల అధికారులు. 80 వేల ఓట్ల గెలుపు కోసం ప్రధాన మూడు రాజకీయ పార్టీలు 80 కోట్లు ఖర్చు చేస్తున్నారని కార్యకర్తలు ప్రజలు చర్చించుకుంటున్న నేపథ్యంలో ప్రత్యేక కథనం.

నవ తెలంగాణ మహబూబ్ నగర్

మహబూబ్‌నగర్ నియోజకవర్గం ఉమ్మడి జిల్లాకు కేంద్ర బిందు. 14 నియోజకవర్గాలలో బడాలీడర్లు నివాసం హైదరాబాదు తర్వాత ఇక్కడే ఉన్నారు. ఎన్నికల సంఘం లెక్క ప్రకారం ఇప్పటివరకు 2,43,367 ఓట్లు ఉన్నాయి. కొత్తగా దాదాపు 2000 ఓట్లు చేరే అవకాశం ఉన్నది. గత ఎన్నికలలో కూడా 70శాతం ఓట్లు మాత్రమే పోల్ అయింది. ఈసారి కూడా దాదాపుగా అంతే పోలయ్యే అవకాశం ఉండవచ్చును. 2019 ఎన్నికలలో బీఎస్పీ,టీడీపీ అభ్యర్థికి కలిపి సగం ఓట్లు వస్తే బీఆర్ఎస్ అభ్యర్థికి రెండు ఇంతలా ఓట్లు వచ్చాయి. ఈ ఎన్నికల్లో ప్రధానంగా బిఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య పోటీ ఉండే అవకాశం ఉన్నది. ఒక్క అభ్యర్థి 80 వేల ఓట్లు వస్తే గెలుపు తథ్యం. అందుకోసం అభ్యర్థులు ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని టీస్టాల దగ్గర, చౌరస్తాలో పదిమంది గుమ్మి కూడిన చోట ఇదే చర్చ జరుగుతుంది. రాజకీయాలలోకి కాంట్రాక్టర్లు పెట్టుబడుదారులు వ్యాపారులు రాకముందు ఎన్నికల ఖర్చు అంటే అభ్యర్థులు తిరిగేది, వాళ్ళ కార్యకర్తలు వ ం ర ు మాత్రమే ఉండేది. రాజకీయం ఒక వ్యాపారంగా మారిన ఈ సందర్భంలో ఓటు విలువ పెరిగిందని అందరూ చర్చించుకుంటున్నారు. ఉదాహరణకు ఒక రాజకీయ పార్టీ బహిరంగ సభకు అయ్యే ఖర్చు వేదిక ఏర్పాటు, ప్రజలను తరలించే వాహనాలు, భోజనాల కలిపి 30 నుంచి 50 లక్షలు ఖర్చు చేస్తున్నారని బహిరంగ సత్యం. అలా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన నాటి నుండి ఓట్ల వేసే వరకు మినిమం 45 రోజుల సమయం ఉంటుంది. ఈ మధ్యలో రాజకీయ పార్టీల నాయకులు పోటీపడి ప్రచారం కోసం రసీదులు లేని విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రజల దురదృష్టం ఏమిటో కానీ రాజకీయ పార్టీ నాయకులు చేసిన అభివృద్ధి చేసే వాటి

గురించి చెప్పడం మరిచి వ్యక్తిగత విమర్శలు చేయడం కులాల పేరుతో సంఘాల పేరుతో ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నారని అందరికీ తెలిసిందే. అభ్యర్థులు ఏ ఊరికి ఏ బస్తికి వెళ్లిన ఆ ఊరిలో ఆ ఊర్లో డప్పుల సప్పట్లు, కార్యకర్తల ఆనంద చిందులు మైకుల మోతలకు ఖర్చు చేస్తేనే సాధ్యమవుతుందని స్వయాన కార్యకర్తలే అభ్యర్థులకు చెబుతున్నారు. మిగిలిన 24 రోజులు ఓటర్లకు, కార్యకర్తలకు ప్రతిరోజు పండుగ లాగే ఉన్నదని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వ్యాపార రాజకీయ రంగంలో నేడు లీడర్లు మొదలుకొని ఓటర్ల వరకు ప్రతి గంటకి ఏ కండువా కప్పుకుంటారో, ఏ జెండా మోస్తరో తెలవక ప్రచారానికి దూరంగా ఉండే ఓటర్లు అయోమయానికి గురవుతున్నారు. నియోజకవర్గంలో ఉన్న ఓట్ల కన్నా రాజకీయ పార్టీ నాయకులు కప్పే కండువల సంఖ్య ఎక్కువ గా ఉందని, ఓటర్లు నాయకుని నమ్మే పరిస్థితి లేదని, లీడర్లు ఓటర్లు నమ్మి పరిస్థితి లేదని రాజకీయ విశ్లేషకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడే ఏమయింది ముందుంది ముసళ్ళ పండుగ అంటూ ఓటర్లు ధీమా వ్యక్తం చేస్తుండగా, ఖర్చు చేయకపోతే ఎక్కడ ఓటమికి గురవుతమోనన్న ఆందోళన అభ్యర్థుల్లో నెలకొన్నది. దీంతో గెలుపు కోసం రాత్రం బగులు నిద్ర హారాలు మాని ప్రచారం చేసుకుంటున్న నాయకులు కుటుంబాలలో కలవరం మొదలయ్యింది. ఇక మన ఎన్నికల సంఘం ఐదు సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఎన్నికలు ప్రతి ఓటరుకు ఎంతో ముఖ్యమైందని నిజాయితీగా, ప్రలోభాలకు లోను కాకుండా మీకు నచ్చిన మెచ్చిన మీ నాయకుని ఎన్నుకోమని బ్యానర్లు, మైకుల ప్రచారం ద్వారా ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నారు. అభ్యర్థులు నిబంధనలకు విరుద్ధంగా ఖర్చు చేస్తున్న వారిపై దృష్టి పెట్టి తనిఖీలు ముమ్మరం చేశారు. కానీ ఇప్పటివరకు అధికారులు స్వాధీనం చేసుకుంటున్న డబ్బులు ఎక్కువ శాతం ప్రజలు వారి అవసరాల కోసం తీసుకెళ్తున్నదే పట్టుకుంటున్నారు. ఓటర్లు డబ్బు మధ్యానికి బానిసలు కాకుండా ఓటు అమ్ముకోకుండా నిజమైన నిజాయితీ గల రాజకీయ పార్టీని నాయకులను ఎన్నుకుంటారా లేదా ఇప్పటివరకు ప్రజలు చర్చించుకుంటున్న 80 కోట్ల ఖర్చు వైపే ప్రజలు నిలబడతారా డిసెంబర్ మూడో తేదీ వరకు వేచి చూడాల్సిందే.

ఎస్ఆర్ రెడ్డిని గెలిపించి, పేట రూపురేఖలు మార్చుకోవాలి

- బీఆర్ఎస్ తోనే శ్రీరామరక్ష
- సీఎం కేసీఆర్
- నారాయణపేటలో ప్రజా ఆశీర్వాద సభ





నవతెలంగాణ- నారాయణపేట టౌన్

ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి ఎస్ఆర్‌రెడ్డి రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి నారాయణపేట రూపురేఖలు మార్చుకోవాలని సీఎం కేసీఆర్ అన్నారు.నవంబర్ 30వ తేదీన శాసనసభ ఎన్నికల సందర్భంగా జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో సోమవారం స్థానిక ఎమ్మెల్యే ఎస్ఆర్ రెడ్డి అధ్యక్షతన ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరై మాట్లాడుతు గత ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను పూర్తి చేశామని నారాయణపేటను జిల్లాగా నెల రోజుల్లో ప్రకటిస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చినమని నెల రోజుల్లో నారాయణపేట ను జిల్లాగా ప్రకటించి జీవోను జారీ చేసినట్లు తెలిపారు. స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయినను ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాను దత్తత తీసుకున్న ముఖ్యమంత్రి ఏమి ఒరగబెట్టింది లేదని ఎద్దేవ చేశారు. ఎన్నికల్లో ఎన్నో పార్టీలు హామీలు ఇస్తుంటాయని కానీ తెలంగాణ ఏర్పడ్డాక తెలంగాణ రాష్ట్రంలో మనం ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టామని అన్నారు. నాడు తెలంగాణ కోసం గుప్పెడు మందితో ఊరు వాడ తిరిగి తెలంగాణను సాధించామని తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచుడు అనే నినాదంతో సాధించిన తెలంగాణ సహకారం కోసం ప్రస్తుతం జరిగే ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి ఎస్ఆర్‌రెడ్డిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి నారాయణపేట రూపురేఖలు మార్చుకోవాలని అన్నారు. టిఆర్ఎస్ నుండి బీఆర్ఎస్ గా ఏర్పడిందన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా విలువైనదని మీ యొక్క ఓటు మీయొక్క తలరాతలను మార్చే శక్తి మీలో ఉందని రాష్ట్రానికి ఎవరు మేలు చేస్తారో వారికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. నారాయణపేట ఎమ్మెల్యే ఎస్ ఆర్ రెడ్డి గుణగణాలను చూసి ఓటు వేసి గెలిపించాలని కోరారు. నారాయణపేట జిల్లాలో కొన్ని మండలాలు నారాయణపేట మండలం, దామరగిద్ద మండలం, కోయిలకొండ మండలం లో మూడు మండలాల్లో ఒక్కొక్క గ్రామాన్ని మండలం గా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ప్రస్తావించగా వాటిని నెరవేరుస్తామని అన్నారు. నారాయణపేట జిల్లాలో జయమ్మ చెరువుకు నీరు పాలమూరు కొడంగల్ ఎత్తిపోతల ద్వారా చేపడతామన్నారు. మరియు దామరగిద్ద మండల పరిధిలోని కానుకుర్తి గ్రామంలో రిజర్వాయర్ కట్టిస్తామని తెలిపారు. తెలంగాణను కుదిపింది కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు. అభ్యర్థి ఏ పార్టీ నుండి నిలుచుంటాడో పార్టీ సిద్ధాంతాలను నమ్మి ఓటు వేయాలని అన్నారు.ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డి మాట్లాడుతూ నారాయణపేటకు రింగ్రోడ్డు ఏర్పాటు చేయాలని బాలికలకు పోస్టుమట్రిక్ మరియు బాలికల హాస్టల్ వసతి ఏర్పాటు చేయాలని ఇండస్ట్రియల్ ఫుడ్ ప్రొసీసింగ్ కావాలని వాటి వలన 10 వేల మందికి ఉద్యోగులు వస్తాయన్నారు. మైనార్టీల కోసం హజ్ హస్ ఏర్పాటు చేయాలని, ఈ ప్రాంతంలో ముదిరాజులు అధిక సంఖ్యలో ఉన్నారని వారి కోసం రెండు ఎకరాల భూమితో రెండు కోట్లు కేటాయించి ముదిరాజ్ బవనం ఏర్పాటు చేయాలని అన్నారు. ఎమ్మెల్యేగా తొమ్మిది సంవత్సరాలు పనులు చేశానని ఎవరితో అరకప్పు టీ కాఫీ తాగలేదని ఎమ్మెల్యే అన్నారు. జిల్లా ప్రజలకు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా నీటిని అందించి జిల్లాను సస్యశ్యామలం చేయాలని ఎమ్మెల్యే ముఖ్యమంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రీడలు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు, పిఎసిఎస్ చైర్మన్లు ఎంపీపీలు వివిధ వార్డ్ కౌన్సిలర్లు వివిధ గ్రామాల నుండి వచ్చిన నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.







మతోన్మాద బీజేపీని ఓడించండి

సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్, జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్





నవతెలంగాణ- పాన్‌గల్

దేశంలో మతోన్మాదం బీజేపీని ఓడించి, దేశాన్ని రక్షించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ ,సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు కిల్లి గోపాల్ అన్నారు.పాన్‌గల్ మండలం రేమొద్దుల గ్రామంలో సీపీఐ(ఎం) కుటుంబ సభ్యులతో,సానుభూతి పరులతో ఇస్తా గోష్టి సమావేశం నిర్వహించారు.ముందుగా గ్రామాల్లో భోజనం ఏర్పాటు చేశారు.అనంతరం పార్టీ సానుభూతిపరుల కార్యకర్తలు మహిళలు కుటుంబ సభ్యులు విద్యార్థులతో ఆటపాట సంస్కృతి కార్యక్రమాలు కోలాటాలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో మతోన్మాదం బీజేపీని ఓడించాలన్నారు. సీపీఐ(ఎం) పార్టీ చేస్తున్న పోరాటాల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలన్నారు. అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించి వామ పక్ష అభ్యర్థులను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో నృత్యాలు పాటలు కోలాటాలు చిన్నారి పిల్లలతో ఎర్రజెండా పట్టుకుని నృత్యం ప్రజలు ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జి దేవేందర్, జిల్లా కమిటీ సభ్యు మాజీ ఎంపిటిసి వేణుగోపాల్ ,సీపీఐ(ఎం) మండల నాయకుల వెంకటయ్య కే వెంకటయ్య భగత్ నిరంజన్ కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్‌కు మామిడి మార్కెట్ కు కృషి చేస్తాం

- హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్

నవతెలంగాణ - కొల్లాపూర్

కొల్లాపూర్‌కు మామిడి మార్కెట్ కు కృషి చేస్తానని,తెలంగాణ రాష్ట్రంలో బీసీలంతా ఒకటై అనుకుంటే ఏ పార్టీలోనూ ఏ కులస్తులు ఎమ్మెల్యే కాలేరని మాజీ మంత్రి హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. సోమవారం కొల్లాపూర్ పట్టణంలో అబ్దుల్ కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సింగోటం రామన్న నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ఆత్మగౌరవ సభను ఘనంగా విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ,టీడీపీ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు పగిడాల శ్రీనివాసులు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ కాటమొని తిరుపతమ్మ కృష్ణయ్య గౌడ్ ఎమ్మార్పీఎస్ నాయకులు కులాల బీసీ నాయకులు ముఖ్య అతిథులుగా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ చేసిన వాఖ్యాలపై ఆయన స్పందించారు.మీ ప్రభుత్వంలో ఏనాడైనా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల ముఖ్యమంత్రి కుర్చీలు ఇచ్చారా అంటూ ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా సింహభాగం ఓటర్ల సంఖ్య ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుపేద అన్నగారిన వర్గాల వారు మిగతా కులాల వారి చేత అణిచివేతకు గురవు తున్నారన్నారు. ముందు ఉంటామని గుర్తు చేశారు బిజెపి అధికారంలోకి వస్తే ఈ ప్రాంత మామిడి రైతుల మార్కెట్ సౌకర్యం కోసం తాను వెన్నంటే ఉంటానని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగం రాకపోతే కనీసం ఎన్నికల్లో ఇచ్చిన నిరుద్యోగ భృతి హామీ కూడా నెరవేర్చలేకపోయాడని మండిపడ్డారు. బీసీ బిడ్డలకు అధికారవిస్తే ప్రతి ఒక్క నివాస గృహాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు బీసీ నాయకులు మాట్లాడుతూ బీసీలు అంతా ఐక్యతతో ప్రలోభాకు లొంగకుండా బీసీల ఐక్యతకు పోరాడాలని బీసీలను రాజ్యాధికారం అందించే దిశగా ముందుకు సాగాలని బీసీలకు నేటి వరకు ఎలాంటి సముచితన్న స్థానం అందివ్వలేదని అన్నగారి ఉన్న బీసీలంతా ఐక్య కావాలన్నారు. అబ్దుల్ కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు రామన్న మాట్లాడుతూ తన రాజకీయ నిర్ణయాన్ని రెండు రెండు రోజుల్లో వెల్లడిస్తానని బీసీలంతా తమ పండగ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు జతీయ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా కసిరెడ్డి గెలిపించండి

- కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు కసిరెడ్డి
- కేఎల్ఐ పైలాన్, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు






నవతెలంగాణ -కల్వకుర్తి

కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను ఎమ్మెల్యేగా గెలిపించండి అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సోమవారం ఆయన ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. మాజీ ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ తదితర ముఖ్య నాయకులతో కలిసి నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. అనంతరం కేఎల్ఐ పైలాన్ వద్ద, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పూలమాలలు వేశారు. అంతకు ముందు దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్సీ మీడియాతో మాట్లాడారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో నియోజకవర్గ ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సోనియా గాంధీ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాల వల్ల అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని ఆయన విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ చేతగానితనం వల్ల నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పనిచేసే వ్యక్తికి ప్రజలు పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసి ప్రజలకు మేలు చేస్తామని చెప్పారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు 2500 ఇస్తామని, ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని అన్నారు. 500 కే వంట గ్యాస్ సిలిండర్ ఇస్తామని, రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీ చేస్తామని వివరించారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతానని చెప్పారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పనులను వెంటనే పూర్తి చేయిస్తామని, పాలమూరు ఎత్తిపోతల పథకం ద్వారా మిగతా ప్రాంతానికి సాగునీరు అందిస్తామని అన్నారు. కల్వకుర్తి ప్రాంతాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దుతానని ఆయన హామీ ఇచ్చారు. అధికార పార్టీ నాయకుల మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోతే నియోజక వర్గం మరింత వెనుకబడి పోతుందని అన్నారు. వాస్తవాన్ని ప్రజలందరూ గ్రహించి కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో 'కల్లోలం'

- అభ్యర్థి మార్పు అంటూ ప్రచారం
- ధీమాగా ముందుకెళ్తున్న తాజా, మాజీ నాయకులు
- మార్పు తప్పదంటున్న సీనియర్ క్యాడర్

వనపర్తి జిల్లా కాంగ్రెస్‌లో 'కల్లోలం' నెలకొంది. రాష్ట్రంలో ఎన్నికల కమిషన్ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలై ప్రక్రియ కూడా ప్రారంభమైంది. కానీ టికెట్ల లొల్లి ఢిల్లీ వరకు చేరింది. అభ్యర్థి ప్రకటనా వెలువడింది. అయినా కాంగ్రెస్‌లో అసమ్మతి వర్గం కాంగ్రెస్ ప్రకటించిన అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తోంది. మరోవైపు మాజీ మంత్రి తన పని తాను చేసుకుంటానంటూ జనంలోకి వెళుతున్నారు. ఇదంతా ఒక ఎత్తయితే తాజా నాయకుడు మాత్రం తనకే సర్వేలు అనుకూలంగా ఉన్నాయంటూ పెద్దఎత్తున క్యాడర్‌ను సమీకరిస్తూ రెబల్‌గా అయినా పోటీకి సై అంటుండటం విశేషం.



నవ తెలంగాణ- వనపర్తి

ఎన్నికలకు ముందు.. ఎన్నికల తర్వాత అన్నట్లుగా .. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటయ్యాక రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర సమితికి ఆధరణ పెరిగింది. కాంగ్రెస్ క్రమంగా ఖాళీ అవుతూ వచ్చింది. అందులో భాగంగానే ప్రజల్లో తెలం గాణకు ముందు.. తెలంగాణ తర్వాత అన్నట్లుగా రాష్ట్రమంతా టీఆర్ఎస్‌లోకి వలసల పర్వం కొనసాగింది. అందుకు వనపర్తి జిల్లా మినహాయిం పేమీలేదు. ఇందులో మరో కారణం కూడా ఉంది. రెండోస్థాయి క్యాడర్‌ను ఎదుగుదల చేపట్టకపోవడమే పార్టీ పతనానికి కారణమైందన్న చర్చ బాహాటంగానే సాగుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత మాజీ మంత్రి, ఏఐసిసి కార్యదర్శిగా ఉన్న డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పార్టీ నాయకులను పట్టించుకోకుండా పార్టీని గాలికొదిలేశారన్న విమర్శలున్నాయి. అందుకోసమే ఆయన అభ్యర్థిత్వాన్ని తామంతా వ్యతిరేకిస్తున్నామని, కొత్త అభ్యర్థిని మీరే చూడాలని గత ఎన్నికల్లో చిన్నారెడ్డే స్వయంగా చెప్పారని, తీరా బీఆర్ఎస్ నుంచి ఓ నాయకుడొచ్చాక అందరికిచ్చిన మాటను తన సీనియారిటీ, అధినాయకత్వంతో సాన్నిహిత్యంతో చిన్నారెడ్డి టికెట్టును తెచ్చుకున్నారని గుర్తు చేస్తున్నారు సీనియర్ నాయకులు. జిల్లా క్యాడర్‌లో అంతా టెన్షన్‌తెలంగాణ వచ్చాక వనపర్తి కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉందని చిన్నారెడ్డి నిరూపించాడు. కానీ రెండోదఫా 2019 ఎన్నికల్లో 52 వేల పైచిలుకు ఓట్లతో ఘోరంగా ఓటమిపాలయ్యారు. ఆ తర్వాత మూడేళ్లపాటు అడ్రస్ లేకుండా వనపర్తిని వదిలిపెట్టి వెళ్లారని నాయకత్వమంతా గుర్రుగా ఉంది. రాష్ట్రంలోనే వనపర్తి నియోజకవర్గంపై కాంగ్రెస్‌కు మంచి క్యాడర్ ఉందని భావించిన అధిష్టానం మళ్లీ చిన్నారెడ్డికి నేటి ఎన్నికల అభ్యర్థిగా పోటీలో దింపేందుకు మొగ్గు చూపింది. టికెట్ ఇచ్చి తిరిగి పంపింది. అందుకు రాజకీయ చతురత కూడా తోడయ్యిందని స్థానిక నాయకత్వం కోడై కూస్తోంది. ఇవేమీ పట్టించు కోనవసరం లేదన్నట్లుగా ప్రచారంలోకి అడుగుపెడుతున్న తరుణంలో సీనియర్ నాయకత్వమంతా వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ తాజా నాయకుడైన మేఘారెడ్డివైపు మొగ్గుచూపుతుండటం ఆసక్తికరం.

టికెట్ 'మార్పు' జరిగితే...

జిల్లా కాంగ్రెస్‌లో నెలకొన్న సందిగ్ధతకు కార్యకర్తలు అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఎన్నికలకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇప్పటికే ఓ పర్వం ప్రచారాన్ని ముగించి రెండోదఫా ప్రచారాన్ని ముమ్మరం చేయడంతో ఈ సందిగ్ధత నెలకొంది. కానీ నామినేషన్లు వేయాల్సిన ప్రక్రియ ముగిసే సమయం దగ్గర పడుతుండటంతో ఇంకా భీ-ఫారం గొడవ కొనసాగుతుండటం కార్యకర్తలను కలవరపెడుతోందని చర్చ జరుగుతోంది. ఏదేమైనా చిన్నారెడ్డి అభ్యర్థిత్వానికి వ్యతిరేకంగా మార్పు జరగాల్సిందేనని నాయకులు పట్టుబడుతున్నారు. అందుకనుగుణంగా ఇటు పిసిసిని, అటు అధిష్టానాన్ని ఒప్పించి భీ-ఫారం సంపాదించే పనిలో మేఘారెడ్డి ఉన్నట్లు చర్చ వినిపిస్తోంది. అందులో భాగంగానే రాష్ట్రంలో ఇదివరకు ప్రకటించిన జాబితాల్లో మూడు సీట్లల్లో అభ్యర్థుల మార్పు తప్పదన్న యోచనలో పీసీసీ ఉందని సామాజిక మాధ్యమాల్లోనూ వార్తలు వస్తుండటం ప్రచారానికి బలాన్ని చేకూరుస్తోంది. దీంతో మేఘారెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరుస్తున్న నాయకులు, కార్యకర్తలు సంతోషం ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.

c m y k

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ- తెలకపల్లి

మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు సోమవారం ఆ పార్టీలను వీడి ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు మాజీ జెడ్పిటి నారాయణ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో గ్రామ మాజీ సర్పంచ్ లు టి.భాస్కరాచారి, సి శ్రీనివాసులు, వార్డు సభ్యులు వి. కురుమయ్య , గ్రామ నాయకులు ఎం. చంద్రశేఖర్, ఎ.మల్లేష్, డి.స్వామి, రాఘవేంద్ర చారి, కాశీ మల్లయ్య, కృష్ణయ్య చారి, లక్ష్మీనారాయణ చారి, లక్ష్మయ్య, ఎ.వెంకటేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి ఎమ్మెల్సీ కూచుకు ల్ల దామోదర్ రెడ్డి కాంగ్రెస్



పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నారాయణ గౌడ్ మాజీ సర్పంచ్ లు వెంకటయ్య, ఎ.శివయ్య, పి భగవంతు రావు, సీనియర్ నాయకులు ఎ.బీముడు. ఎ.నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం

ఉప్పునుంతల : ఉప్పునుంతల మండలం దేవదారికుంట తాండా గ్రామంలో సోమవారం కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచార చేశారు. గ్రామ కాంగ్రెస్ కమిటీ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకి మద్దతుగా దేవదారికుంట తాండా గ్రామంలో గడపగడపకు ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ యొక్క ఎన్నికల ప్రధాన హామీలను, మరియు ఆరు గ్యారెంటీ స్కీములకు సంబంధించిన విషయాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు.

'కాంగ్రెస్ పార్టీ గ్రామాలల్లో ఖాళీ '

కొల్లాపూర్ : కొల్లాపూర్ మండలం ,మొలచింతలపల్లి గ్రామానికి చెందిన జూపల్లి కృష్ణారావు అనుచరులు నేడు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి , ప్రవీణ్ పుట్టపాగ ఆధ్వర్యంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు.కార్యక్రమంలో గ్రామ ప్రెసిడెంట్ ముష్టి కర్రన్న, మాజీ సర్పంచ్ ఐలేని వెంకటస్వామి, , ముద్దం బాల నాగన్న ,మాజీ వార్డ్ నెంబర్ సౌడయ్య , బొల్లె గోవిందు, మధ్య మోని మల్లేష్,బాలయ్య, గోదమల్లేష్, పెద్దూరి శంకర్,గండి విజయ్, ముద్దం కురుమయ్య,గండి రాజు, పాల్గొన్నారు.

మర్రి మెజార్టీ లక్ష్యం : మర్రి జమున

తాడూరు : మర్రి జనార్దన్ రెడ్డి మెజార్టీ లక్ష్యమని మర్రి జమున అన్నారు సోమవారం తాడూరు మండల కేంద్రంలోని ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మరి జనార్దన్ రెడ్డి పేదల అభ్యున్నతి కోసం పాటుపడే వ్యక్తి అని ఆ ఉద్దేశంతోనే మా ఎంజీఆర్ ట్రస్ట్ ద్వారా ఎంతోమంది పేదవారికి వివాహాలు చేశారన్నారు. అదేవిధంగా జిల్లాలోని టెస్ట్ ద్వారా పేద విద్యార్థులు చదువుకోవడం కోసం పాఠశాలలో నిర్మించడం జరిగిందని అన్నారు పేదల కోసం పాటుపడే వ్యక్తిని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు యాడ రమేష్ , ఎంపీపీ శ్రీదేవి ఐస్ ఎంపీపీ శివలీల గ్రామ సర్పంచ్ అనుపటి యాదమ్మ శ్రీనివాసులు నాయకులు పర్వతాలు ఆంజనేయులు, గొల్లరా బాలకృష్ణ ,చింత సత్తి వెన్నుపోతుల కాశన్న, ఎర్రోళ్ల రాజు, వార్డు మెంబర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి..

వెల్దండ : వెల్దండ మండల పరిధిలోని లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి జంగయ్య సోమవారం గుండెపోటు గురై మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం ఉదయం లేచి కాలకుత్యాలు పూర్తి చేసుకుని ఇంట్లో వచ్చి కూర్చొని అకస్మాత్తుగా పడిపోయాడని తెలిపారు. స్పృహ కోల్పోయి స్మారక స్థితిలో ఉన్న జంగయ్యను చికిత్స నిమిత్తం వైద్యులకు చూపించగా గుండెపోటుతో జంగా ఎప్పటికీ మృతి చెందినట్లు వైద్యలు నిర్ధారించినట్లు తెలిపారు.

జంగయ్య కుటుంబానికి మున్సిపల్ చైర్మన్ పరామర్శ..

గుండె పోటు తో మృతి చెందిన కుమ్మరి జంగయ్య కుటుంబాన్ని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఏడ్మ సత్యం పరామర్శించి ఏడ్మ కిష్ట రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ అధ్వర్యంలో రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు . ఆయన వెంట పోతేపల్లి గ్రామ మాజి సర్పంచ్ వెంకట్ రెడ్డి ,నాయకులు సోమయ్య , గ్రామస్తులు రవి , అశోక్ , వెంకటయ్య , శేఖర్ గౌడ్ ఉన్నారు.

విశ్వరూప మహాసభ వాల్ పోస్టర్ విడుదల



ఊరుకొండ : ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నవంబర్ 11న పరేడ్ గ్రౌండ్లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ అధ్యక్షతన జరగబోయే విశ్వరూప మహాసభ కరపత్రాన్ని ఊరుకొండ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు దార రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కొమ్ము శ్రీనివాసులు, లక్ష్మయ్య, మల్లేష్, దార బంగారయ్య, దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

పిఓ, ఏపీఓలకు ఈవీఎంలపై శిక్షణ

నవతెలంగాణ- కందనూలు

ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఎలక్ట్రానిక్ యంత్రాల విషయంలో ప్రతి విషయంపై అవగాహన కలిగి ఉండాలని ఎన్నికల శిక్షణ పర్యవేక్షణ నోడల్ అధికారి డి ఆర్ డి ఓ నర్సింగ్ రావు సూచించారు. సోమవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రిసైడింగ్ సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఈవీఎంలపై ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించారు. ఓటింగ్ యంత్రాలపై అవగాహన కల్పిస్తూ ఓటింగ్ మెషిన్ లో వివిధ అంశాలపై ఈవీఎంల ట్రైనర్ రాఘవేందర్ వివరించారు. ప్రస్తుతస్థాయిలో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనీలు ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు పోలింగ్ సజావుగా నిర్వహించేలా ఈవీఎం, వీవీ ఫ్యాట్ ల నిర్వహణపై అవగాహన కలిగించడంతో పాటు అనుసరించాల్సిన



విధానాలు, పోలింగ్ అనంతరం చెక్ లిస్ట్ ప్రకారం అందజేయాల్సిన వివిధ పత్రాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. 400 మంది సిబ్బందికి 32 ట్రైనింగ్ ఈవీఎంలతో పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో డిఇఓ గోవిందరాజులు, నోడల్ అధికారులు కృష్ణ చంద్రశేఖర రావు, ఈవీఎంల ట్రైనర్ రాఘవేందర్ పాల్గొన్నారు.

జాతీయ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

కందనూలు : వచ్చేనెల 7 నుంచి 10 వ తారీఖు వరకు తమిళనాడులోని కోయం బత్తూర్ లో జరగబోయే 38వ జాతీయ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్స్ పోటీలకు తెలంగాణ స్టేట్ తరపున ఎంపికైన 77 మంది క్రీడాకారులల్లో కందనూలు జిల్లా నుంచి 7 గురు క్రీడాకారులు ఎంపికైనట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కరీంనగర్ జిల్లాలో జరిగిన తెలంగాణ స్టేట్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్. హన్మకొండలోని జే.ఎన్ స్టేడియంలో జరిగిన సౌత్ జోన్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్స్ పోటీలల్లో తెలంగాణ క్రీడాకారులు చూపిన ప్రతిభ ఆధారంగా 77 మంది క్రీడాకారులు 38 వ జాతీయ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపి యన్షిప్స్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ఎం.విజేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు తెలిపారు. వైస్ ప్రెసిడెంట్లు లావణ్య రెడ్డి, లక్ష్మి, బిక్షపతి, కోశాధికారి విజయ్ కుమార్ సంయుక్త కార్యదర్శులు పరశురాం, అంజయ్య, కొర్ర రాములు , సభ్యుల హర్షం వ్యక్తం చేశారు.

'బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్ గెలుపు ఖాయం'



వెల్దండ: కల్వ కుర్తి నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి గుర్క జైపాల్ యాదవ్ గెలుపొందడం ఖాయమని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం అన్నారు. సోమవారం వెల్దండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ.. కల్వకుర్తినీ ఐటిహబ్ గా మార్చడం, మూడు కొత్త మండలాల ఏర్పాటు, ఆమ నగల్లో రెవిన్యూ డివిజన్ ఏర్పా టుకు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కృషి అభినందనీయమన్నారు. ఆమన గల్లులో కేటీఆర్ సభకు భారీగా జనా భా రావడమే కల్వకుర్తిలో జైపాల్ యాదవ్ గెలుపుకు నిదర్శనమ న్నారు. కాంగ్రెస్ బిజెపిలకు బుద్ధి చెప్పేందుకే ప్రజలు తండోపతండాలుగా కేటీఆర్ సభకు తరలి వచ్చారన్నారు. రైతాంగమంతా కెసిఆర్ వెంటే ఉన్నారని, కాంగ్రెస్ పార్టీని కాంగ్రెస్ నాయకులే ఓడ గొడతారని ఆయన అన్నారు. తాను వ్యక్తిగతంగా ఎవరిని దూషించడం లేదని, తనకు ఎవరితో విభేదాలు లేవన్నారు. ఈ సమా వేశంలో సర్పంచులు వెంకటేశ్వరరావు, అంజి నాయక్ అంజయ్య, మండల రైతుబంధు అధ్యక్షుడు భాస్కరరావు, నాయకులు ఎడ్మ వెంకట్ రెడ్డి, వెంకటయ్య, బాలు, మల్లయ్య, రాము, ఆనంద్, ఆర్కే గౌడ్, చలి చీమల,శ్రీను,రాజు, వెంకట ముదిరాజ్, బస్నమోని శివ , గజిని శీను, శంకర్, జంగు తదితరులు పాల్గొన్నారు.

15వరకు సత్యసాయి ఉచిత టైలరింగ్ శిక్షణ

కందనూలు : సత్యసాయిబాబా 98వ జన్మదినోత్సవం సందర్భంగా నాగర్ కర్నూల్ సాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్ట్ సత్య సాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో మహిళలకు 45 రోజులపాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు సత్యసాయి సేవా సమితి కన్వీనర్ హకీమ్ విశ్వప్రసాద్,శ్రీ సాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎలిమే ఈశ్వరయ్యలు తెలిపారు.మహిళా అభ్యర్థులు ఈనెల15వరకు (తేదీ 15-11-2023 వరకు) నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ట్యాంక్‌బండ్ పక్కన గల భగవాన్ శ్రీ సత్య సాయి బాబా దేవాలయంలో బయోడేటా,రెండు ఫోటోలు సెల్ నెంబర్ ,వివరాలతో నేరుగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

విద్యార్థులకు నాణ్య మైన విద్యను అందించేందుకు కృషి చేయాలి

నవతెలంగాణ- తాడూరు

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని భాస్కర్ రెడ్డి అన్నారు. సోమవారం ఎంఈఓ భాస్కర్ రెడ్డి ర్‌పీపీ ఎస్ పర్వతాయపల్లి పాఠశాలలో అల్పాహారం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 20 మంది విద్యార్థులకు బొరుగుల ఉగ్గని వడ్డించడం జరిగింది. ఎంఈఓ తరగతి గదుల్లో విద్యార్థులను చదివించి నోటుబుక్కులు పరిశీలించారు. రికార్డులను పరిశీలించి విద్యార్థుల మంచి నాణ్యమైన విద్య అందించుటకు కృషి చేయాలని పలు సూచనలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ శ్రీ ఎం సత్యం గారు మరియు ప్రధానోపాధ్యాయులు శ్రీ కెపి చంద్రయ్య ,ఉపాధ్యాయులు ఎ యం ఆనంద్ రాజుగారు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ కి గుణపాఠం తప్పదు

నిరుద్యోగ జేఏసీ జిల్లా అధ్యక్షులు కుంభం రామకృష్ణ గౌడ్

నవతెలంగాణ- కందనూలు

తొమ్మిది సంవత్సరాల నుంచి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం మాడిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి 2023 శాసనసభ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి గుణపాఠం తప్పదని నిరుద్యోగ జేఏసీ జిల్లా అధ్యక్షులు కుంభం రామకృష్ణ గౌడ్ ఆరోపించారు. సోమవారం ఒక ప్రైవేట్ సమావేశంలో నిరుద్యోగులు సమావేశమై బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఏ విధంగా గుణపాఠం చెప్పాలో తగు నిర్ణయాలు తీసుకున్నారు. తొమ్మిది సంవత్సరాల నుంచి ఉద్యోగం నోటిఫికేషన్లు విడుదల చేయకుండా కాలయాపన చేసి నిరుద్యోగుల చావులకు కారణమైన బిఆర్ఎస్ పార్టీని ఓడిస్తామని నిరుద్యోగులు తెలియజేశారు. బిఆర్ఎస్ పార్టీకి నిరుద్యోగులు ఎవరు కూడా ఓటు వేయవద్దని నిర్ణయం తీసుకున్నారు. వివిధ పోటీ పరీక్షల పేపర్ లీకేజీలలో టీఎస్పీఎస్సీ చైర్మన్ ని సస్పెండ్ చేయకపోవడం, టీఎస్పీఎస్సీ ని ప్రక్షాళన చేయకపోవడం, గ్రూప్ - 1 పరీక్ష రెండుసార్లు రద్దు కావడం, డీఎస్సీ నోటిఫికేషన్ లో 13,086 పోస్టులను వెయ్యకపోవడం, నిరుద్యోగ భృతి చెల్లించకపోవడం, జాబ్ క్యాలెండర్ విడుదల చేయకపోవడం విడ్డురంగా ఉందన్నారు. నిరుద్యోగులు చనిపోతే అవమానించే విధంగా మాట్లాడడం, బిఆర్ఎస్ పార్టీ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో నిరుద్యోగుల ప్రస్తావన లేకపోవడం వల్ల నిరుద్యోగులందరం ఏకమై ఊరు ఊరు తిరిగి, గడపగడపకు వెళ్లి, నిరుద్యోగులకు జరిగిన అన్యాయాన్ని, మోసాలను ప్రజలకు తెలియజేస్తామన్నారు. నిరుద్యోగ జేఏసీ జిల్లా అధ్యక్షులు కుంభం రామకృష్ణ గౌడ్ తెలియజేశారు. డీఎస్సీ నోటిఫికేషన్ చూస్తే ఏ విధంగా అయితే ఎక్కువగా సున్నాలు కనిపిస్తున్నాయో అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీకి సీట్లు వచ్చేటట్టుగా మేము కంకణం కట్టుకుని ప్రచారం చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో నిరుద్యోగ జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీకాంత్, కోశాధికారి వడ్డేమాన్ శ్రీకాంత్, సుదర్శన్, వెంకటేష్, కర్ణాకర్, మల్లేష్, శివ కుమార్ , అశోక్, శివకాశి ,కృష్ణవేణి ,జ్యోతి, విజయలక్ష్మి, అనిత, నర్సమ్మ, లక్ష్మి , భూమిక, భారతి, కుసుమ, విజిత , సురేష్ , శ్రవణ్ , పరమేష్ , రాముడు తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనాలను మేనిఫెస్టో చేర్చాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు



ఆత్మకూరు : కార్మికుల కనీస వేతనాలను మేనిఫెస్టో చేర్చాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పేర్కొన్నారు. సోమవారం ఆత్మకూరు పట్టణంలో శివాలయం వద్ద ఆర్ ఎం రమేష్ ఆధ్వర్యంలో సీఐటీయూ మండల జనరల్ బాడీ సమావేశం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, సీనియర్ నాయకులు ఎండీ మహిముద్ మాట్లాడుతూ .. వివిధ రాజకీయ పార్టీల మేనిఫెస్టోలో ప్రకటిస్తున్న, కార్మికుల వర్కర్స్ మెనీ ఫెస్టో లేదని, కార్మికులు ఉద్యోగ భద్రత , కనీస వేతనం రాజకీయ పార్టీలు మేని ఫెస్టో లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఏ రాజకీయ పార్టీ అయితే కార్మికుల కనీస వేతనాలను మేనిఫెస్టోలు చేర్చకపోతే ఆ పార్టీని ఓడించాలని కార్మికులు గుర్తించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మాజీ నాయకులు జీఎస్. గోపీ ,నాయకులు, ఏ బుచ్చన్న, సంధ్యారాణి, విజయమ్మ ,శారద , శార , ఆశమ్మ , సత్యమ్మ , నవనీత, జ్యోతి ,రేణుక , మక్బుల్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి విజయం తథ్యం

- నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిక

పెద్దమందడి : నియోజకవర్గంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుండి ప్రతి రోజు నిత్యం వందల మంది నాయకులు, ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి భారీ మెజారిటీతో గెలువడం ఖాయమని నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, మైనార్టీలు జిల్లా రైతు బంధు అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు . ముం దుగా వారికీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ఎన్నిక లకు మించి భారీ మెజారిటీని మంత్రికి అందించి అభివృద్ధి లో మీరంతా భాగస్వాములు కావాలని ప్రజలను కోరారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జీఎంఆర్‌ను గెలిపించండి

మదనాపురం : దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జీఎంఆర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని జీఎంఆర్ సతీమణి కవిత కోరారు. మదనాపురం మండలంలో సోమవారం ప్రచారం చేపట్టారు .కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఆరు గ్యారంటీ పథకాలను తప్పకుండా అమలు చేస్తామని వెల్లడించారు. అంతకుముందు మండలానికి వచ్చిన కవితను మండల నాయకులు ఆహ్వానించి సత్కరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగన్న, ప్రధాన కార్యదర్శి జగదీష్, ఉపాధ్యక్షులు వడ్డే కృష్ణ,పట్టణ అధ్యక్షులు రామకృష్ణ, నాయకులు మనివర్ధన్ రెడ్డి,గొల్ల శ్రీను,ఆవుల రాఘవేంద్ర, సాయిబాబ, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

పెబ్బేరు : పెబ్బేరు మున్సిపాలిటీలోని చెలిమిల్లకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కురుమూర్తి సోమవారం గుండె పోటుతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న నియోజక వర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి అక్కడికి చేరుకుని మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఆయన వెంబడి మండల నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణం బీసీ కాలనీకి చెందిన పలువురు బీఆర్ఎస్ ,బీజేపీలకు చెందిన వారు నియోజకవర్గ కేంద్రం మక్తల్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీహరి ఆధ్వ ర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్, ఆత్మకూరు పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

'దళితుల జాతీయ సదస్సును జయప్రదం చేయండి'

వనపర్తి : రాజ్యాంగం, రిజర్వేషన్లు ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల సాధన, సామాజిక న్యాయం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం దేశవ్యాప్త అమలుకై డిసెంబర్ 4న ఢిల్లీలో చేపట్టే దళితుల జాతీయ సదస్సును జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం, కేవీపీఎస్ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. జాతీయ సదస్సు జయ ప్రదం చేయాలని కోరుతూ కేవీపీఎస్, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మదనాపూర్ మండల కేంద్రంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రాములు అధ్యక్షతన దళిత సమ్మిట్ లో పాల్గొని వారు మాట్లాడారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ రాజు, మేకల ఆంజనేయులు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు భగత్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు, చెన్నయ్య,వెంకటేష్,మహేష్, సామేలు, రాజు, రమేష్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి దిశగా దత్తాయపల్లి

- మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి

వనపర్తి : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కృషి వల్ల వేగవంతంగా అభివృద్ధి దిశగా దత్తాయపల్లి గ్రామం ముందుకు వెళుతున్నదని మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి అన్నారు. సోమవారం వనపర్తి మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో కూతురు తేజశ్వని , స్థానిక నాయకులతో కలిసి ఆమె ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంజీ కెఎల్ఐ ద్వారా రూ. 12 కోట్లతో ఖాన్ చెరువు పనులు ప్రారంభమయ్యాయని, పనులు పూర్తయితే అంజనగిరి, ఖాసీంనగర్, దత్తా యపల్లి, దత్తాయపల్లి తం డా, సవాయిగూడెం, కిష్టగిరి, పెద్ద గూడెం తండా, పెద్దగూడెం గ్రామాలకు సంబంధించి దాదాపు 10 వేల



ఎకరాలకు సాగునీరు అందుతాయని వివరించారు. దత్తాయపల్లిలో 368 రైతులకు రైతుబంధు అందిస్తున్నా మన్నారు. రూ 7 లక్షల విలువ గల సీఎం సహాయ నిధి చెక్కులను 25 మందికి , 57 మంది కి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. రూ 18 లక్షల 75 వేలతో పంచాయతీ రోడ్ నుంచి దత్తాయపల్లి వరకు , రూ 5 లక్షలతో వాల్మికి కమ్యూనిటీ హాల్ నిర్మాణం, రూ 10 లక్షలతో స్లాబ్ కల్వర్టు ల నిర్మాణం, రూ 38 లక్షల 65 వేల తో 8 సీసీ రోడ్లను , రూ.12 లక్షల 88 వేల తో సబ్సిడీ స్పింకర్లు డ్రిప్పులను అందచేయడం జరిగిందన్నారు. రూ.35 లక్షలతో చిన్న తండావరకు బీటీ రోడ్డును పూర్తి చేశామన్నారు. కార్యక్రమంలో వనపర్తి జిల్లా పార్టీ శిక్షణ తరగతుల అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి వనపర్తి మండల పార్టీ అధ్యక్షుడు కే మాణిక్యం వనపర్తి మండల యూత్ అధ్యక్షుడు చిట్యాల రాము, మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ మహేశ్వర్ రెడ్డి, సర్పంచ్ , భాగ్యలక్ష్మి దేవేందర్ నాయకులు మాధవరెడ్డి శంకర్ నాయక్ సుదర్శన్ రెడ్డి కురుమూర్తి , మహిళలు శారద, మధులత, సరస్వతి, కొమ్ము లక్ష్మీ, సాయిలీల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు భూ పంపిణీ సాధ్యం

- మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు

వీపనగండ్ల : పేదలకు భూ పంపిణీ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని కొల్లాపూర్ శాసనసభ అభ్యర్థి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మండలంలోని బొల్లారం గ్రామంలో ఆదివారం రాత్రి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ అభ్యర్థి జూపల్లి కృష్ణారావు మాట్లా డుతూ కాంగ్రెస్ హయాంలో భూమి లేని ఎస్సీ ఎస్టీ మైనార్టీ బిసి పేదలకు భూ పంపిణీ ద్వారా భూమి పంచి పట్టా సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విద్యార్థుల ఆత్మ బలిదానం చేసుకుంటుంటే తాను మంత్రి, ఎ మ్మెల్యే పదవికి రాజీనామా చేయడం జరిగిందన్నారు. కొల్లా పూర్ నియోజక వర్గంలో ఏ ఎల్ ఐ పథకం ద్వారా సాగునీరు, సీసీ రోడ్లు బీటీ రోడ్లు తన హయాంలోనే అభివృద్ధి చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ తరపున కొల్లాపూర్ ఎమ్మెల్యేగా ఓటు అడిగే నైతిక హక్కు తనకే ఉందని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తనను గెలిపిం చాలని ఆకాంక్షించారు. అనంతరం పలు పార్టీలకు చెం దిన కార్యకర్తలు నాయకులు మాజీ మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ ఓ బీసీ సెల్ అధ్యక్షులు కేతూరి వెంక టేష్, మాజీ మండల రైతు బంధు సమితి అధ్యక్షులు ఎత్తం కృష్ణయ్య యాదవ్ , వల్లభాపురం నారాయ ణరెడ్డి, పాన్గల్ సింగిల్ విండో మాజీ చైర్మన్ బాల్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు డాక్టర్ గోదల డాక్టర్ గో



దాల బీరయ్య యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు సుదర్శన్‌రెడ్డి,తూము కుంట సింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, రామ్ రెడ్డి , రవీ ందర్ రెడ్డి,మహేష్,వెంకట్‌రెడ్డి, నరసింహ పాల్గొన్నారు.

హక్కులను కాపాడుకొని రాజ్యాంగాన్ని రక్షించుకొందాం

- జిల్లా అధ్యక్షులు భగత్, రాజు

మదనాపురం : దళిత హక్కులను కాపాడుకొని రాజ్యాంగాన్ని రక్షించుకొందామని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు భగత్, వ్యకాస జిల్లా అధ్యక్షులు రాజు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం,కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం అధ్వర్యంలో సదస్సు నిర్వహి ంచారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. దళి తులపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు. ప్రై వేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని వెల్లడించారు. బీజేపీ ప్రభుత్వ కార్మిక దలిత వ్యతిరేక విధానాలకు, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా డిసెంబర్ 4న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు సూచించారు. అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్ర మంలో వ్యకాస జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, కేవీపీ ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రాములు,నాయకులు చెన్నయ్య, వెంకటేష్, సీఐ టీయూ నాయకులు విష్ణు, సత్యం, లక్ష్మన్న, తిరుపతి, వ్యకాస నాయకులు చిరంజీవి, మాసన్న పాల్గొన్నారు.

అహంకారంతో నష్టం కలిగించడమే రేవంత్ నైజం

- మాజీ జెడ్పీటీసీ కాటం ప్రదీప్ కుమార్ గౌడ్

మదనాపురం : అహంకారంతో ఊగే రేవంత్ రెడ్డి వల్ల కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టం కలిగే విధానాలు ఉన్నాయని మాజీ జెడ్పీటీసీ కాటం ప్రదీప్ కుమార్ గౌడ్ అన్నారు. దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలోని ఆయన నివాసంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. దేవరకద్రలో 30ఏండ్ల నుంచి కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తూ బలోపేతం చేసిన తమ పట్ల రేవంత్ ఆదరణ చూపకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. నాలుగేండ్ల ముందు వచ్చిన వ్యక్తికి టికెట్ ఇచ్చి, స్వార్థ రాజకీయ నాయకుడని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి నిర్వాహకంపై నియోజకవర్గ ప్రజలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారని వెల్లడించారు. స్వార్థ రాజకీయాలతో ఎదుగుదల కోసం తమ అనుచరులకు సీట్లను కేటాయించిన రేవంత్ రెడ్డి తీరుకు ప్రజలు ఓట్ల ద్వారా బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. బడుగు బలహీన వర్గాలపై చిన్నచూపు చూసే రేవంత్ రెడ్డి వైఖరిని, ఆయన అనుచరులను ఎండగడతారని సూచించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీలు వేణుగోపాల్, ఉంద్యాల వెంకటేశ్వర్ రెడ్డి,నాయకులు చందు గౌడ్,నారొత్తం రెడ్డి, రాందాస్,ఫసియోద్దిన్, మహేష్ ఆయా మండలాల నాయకులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలుండాలి

మదనాపురం :పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు సక్రమంగా ఉండాలని వనపర్తి కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. మదనాపురం, తిర్మలాయపల్లె గ్రామాలలో సోమవారం స్థానిక అధికారులతో కలిసి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఓట్లర్లకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఓటరు నమోదులో అన్ని ప్రక్రియలను చవి చూడాలన్నారు. కలెక్టర్ వెంబడి ఎంపీడీఓ నాగే ందర్, డిప్యూటీ తహసీల్దార్ అశోక్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

11న చలో హైదరాబాద్

పెబ్బేరు : ఉపకులం అయినా బైండ్లహక్కుల పోరాట సమితి ఆద్వర్యంలో మాదిగ ఉపకులాల విశ్వరూపమహా సభ కరపత్రాలు, పెబ్బేరు మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు లో విడుదల చేశారు. ఈ సందర్భంగా బైండ్లహక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాసమోని బాలరాజుబైండ్ల మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ 1994/జులై/27నా ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామం నుంచి దండోర ఉద్యమాన్ని ప్రారంభించారన్నారు. ఎస్సీ వర్గీ కరణ సాధించేవరకు ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఆగదన్నారు. ఈ నెల 11న జరగబోయే మాదిగ ఉపకులాల విశ్వరూవ మహా సభకు ఆ నాడు హామీ ఇచ్చిన భారత దేశ ప్రధాని నరేంద్రమోడీ వస్తున్నాడని, మా దిగ ఉపకులాల విశ్వరూపమహా సభ చివరి ఘట్టంగ భావించి ఊరు వాడ,గ్రామ మండల నియోజకవర్గ జిల్లాపట్టణాల ప్రజలు హైదరా బాద్ దద్దరిల్లెలా తరిలిరావాలని కోరారు. కౌన్సిలర్ గోపిబాబు బైండ్ల హక్కుల పోరాట సమితి వనపర్తిజిల్లా ప్రచార కార్యదర్శ గోపి రామకృష్ణ, పెబ్బేరు మండల అధ్యక్షుడు బాలపీరు ఉపాధ్యక్షుడు స్వామి, ప్రదాన కార్యదర్శి రాజు, సహాయ కార్యదర్శి మహేష్, కోశా ధికారి విజయ్. కార్యదర్శి శివ సాయికుమార్ పాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహన ఉండాలి

• కలెక్టర్ వల్లూరు క్రాంతి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

సాధారణ ఎన్నికల్లో వినియోగించే ఈవీఎంలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశి ంచారు. సోమవారం ఎంఏఎల్‌డీ కళాశాలలో పీఓ, ఏపీఓ, ఓపీఓ లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని పలు సూచనలు చేశారు. శిక్షణా కార్యక్రమాల్లో శిక్షణ పొందిన పీ.ఓ ,ఏ.పీ.ఓలు పోలింగ్ కేంద్రాలలో సమర్థవంతంగా ఎన్నికల నిర్వ హణ చేపట్టాలని సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లచే నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. శిక్షణ తరగతులను అర్థం చేసుకుని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చు కోవాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలను స్పష్ట ంగా తెలుసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో ఈవీ ఎంల వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈవీ ఎంల కనెక్ట్ నుంచి వాటిని వాడే విధానంపై జాగ్రత్తలు తీసుకో వాలని పేర్కొన్నారు. ఉదయం 6 గంటలకు మాక్ పోల్ నిర్వహి ంచి క్లోజ్ రిజల్ట్ క్లియర్ బటన్ (సి ఆర్ సి) అయ్యేదాకా పరిశీలించి తదుపరి పోలింగ్ ప్రారంభించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఫారం - 12 పూర్తిచేసి ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఓ, ఏపీఓ, ఓపీఓలు, మాస్టర్ ట్రైనర్స్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో ..

మౌలిక వసతులు కల్పించాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి : పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ వేయడానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం కొత్తకోట, మదనపుర్ మండల పరిధిలోని పోలింగ్ స్టేషన్లను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. విద్యుత్ సౌకర్యం, సరైన వెలుతురు, ర్యాంపు, తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులను పరిశీలించారు.కొత్తకోటలో జెడ్పీ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాల సంఖ్య 243, 244, 238, 236,237,232,233 కేంద్రాలను, మండల ప్రాథమిక పాటశాల దండుగడ్డలో పోలింగ్ కేంద్రాల సంఖ్య 241, 242, కొత్తకోట ఉర్దుఘర్ లోని పీ.ఎస్. సంఖ్య 235, డ్వాక్రా భవనంలో 239, రాఘవేంద్ర కాలనీ ప్రాథమిక పాఠశాలలో పి.ఎస్. సంఖ్య 240, జెడ్పీ ఉన్నత పాఠశాలలో పీ.ఎస్. సంఖ్య 228, 230, జెడ్పీ హెచ్.ఎస్. కొత్తకోటలో 225, 226, 231, 229 లను సందర్శించారు. అక్కడే ఉన్న విద్యార్థులకు నోట్ పుస్తకాలు ఇచ్చారు. ఈ నోట్ పుస్తకాల్లో కేవలం భవిష్యత్‌లో ఎదగడానికి కలలు రాసుకోవాలి, వాటిని ఎప్పుడు చూస్తూ లక్ష్యం వైపు అడుగులు వేయాలని సూచించారు. అనంతరం మధనపుర్ మండలం జెడ్పీ హైస్కూల్ లో పీ.ఎస్. సంఖ్య 255, 256, 257 , 258 పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. తిర్మలాయపల్లి ప్రాథమిక పాఠశాలలో 216, 217 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. సందర్శన సందర్భంగా అన్ని మౌలిక సదుపాయాలు పరిశీలిస్తూ బీఎల్ఓ ల వద్ద ఉన్న ఓటర్ జాబితాను పరిశీలించారు. జాబితాలో 80 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, దివ్యాంగులను గుర్తించిమార్కింగ్ చేయాలని బీ.ఎల్ఓలను ఆదేశించారు. కొత్తకోట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మదనాపుర్ డీటీ. అశోక్, పాటశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, బీ.ఎల్.ఓలు ఉన్నారు.



దత్తత పేరుతో మోసం

• టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి

• కొడంగల్‌లో నామినేషన్ దాఖలు





కోస్గి : వెనకబడిన కొడంగల్ నియోజకవర్గన్ని దత్తత పేరుతో కొడంగల్ ప్రజలను మోసం చేశారని, కాంగ్రెస్ గెలుపుతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుందని టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు చేపట్టి నామినేషన్‌ను దాఖలు చేశారు. అంతకుముందు అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొడంగల్ ప్రజల సమస్యలపై అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేశానని అన్నారు. మీ ఎమ్మెల్యే అసెంబ్లీలో ఏనాడైనా సమస్యలపై ప్రస్తావించాడా... ఏమీ అడగని ఆయన ఓట్లు ఎలా అడుగుతారని మండిపడ్డారు. గొల్ల కురుమ యాదవుల నుంచి డీడీలు కట్టించుకుని గొర్రెలను కొడంగల్ ప్రజలకు పంపిణీ చేయకుండా సిరిసిల్ల, గజ్వేల్ ప్రజలకు పంపిణీ చేశారని అన్నారు. దత్తత పేరుతో కొడంగల్‌ను అభివృద్ధి చేశామని ప్రగల్బాలు పలుకుతున్న కేసీఆర్ కొడంగల్ చౌరస్తాలో తేల్చుకుందామని సవాల్ విసిరారు. ఈ ఎన్నికలు కొడంగల్ ప్రజల, రైతుల తల రాత మార్చేవి, నిరుద్యోగుల ఉపాధి అవకాశాలు, ఆడ బిడ్డల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ నిదర్శనమని అన్నారు. చీలిపోతే కూలిపోతాం.... నియోజకవర్గ ప్రజలు ఏక తాటిపైకి రావాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లోనే నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా ప్రతి ఎకరాకు సాగు నీరందిస్తామని, కృష్ణా వికారాబాద్ రైల్వే లైన్ పనులను చేపడతామని, సిమెంటు ఫ్యాక్టరీలను ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను కల్పిస్తామని, ఏడాదిలోనే మహబూబ్‌నగర్ చించోలి రోడ్డు వెడల్పు పనులను పూర్తిచేస్తామని, తండాలలోని సింగిల్ టీచర్ బడులను తెరిపించి ఉపాధి అవకాశాలను కల్పిస్తామన్నారు. దౌల్తాబాద్ ,బొమ్మరాస్‌పేట మండలాలలో జూనియర్ కళాశాలను ఏర్పాటు చేస్తామని, ఆడ బిడ్డల కోసం నర్సింగ్ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేస్తామని అన్నారు. అనంతరం భారీ ర్యాలీతో నామినేషన్లను వేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గురునాథ్ రెడ్డి వివిధ మండలాల ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

అధికారుల తప్పిదంతో రుణమాఫీ కాలేదు

• రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్‌రెడ్డి



వీపనగండ్ల : అధికారుల తప్పిదం వల్ల రుణమాఫీ రైతులకు వర్తించడం లేదని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి అన్నారు. సోమవారం రుణమాఫీ డబ్బులు రైతుల ఖాతాల్లో జమ కాలేదని, మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయం ముందు కొంతమంది రైతులు బతికి ఉన్న చనిపోయినట్లు లిస్టులో పేర్లు ఉన్న వాళ్ల వర్తించలేదని నిరసిస్తూ రైతులతో కలిసి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ వీపనగండ్ల గ్రామానికి చెందిన బత్తుల రాముడు తండ్రి బాలస్వామి గోపాల్దిన్నె గ్రామానికి చెందిన కురువ నరసింహ , తుంగుంట గ్రామానికి చెందిన కొండ కృష్ణారెడ్డి రైతులు వ్యవసాయ శాఖ, బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యంతో రుణమాఫీ లిస్ట్ రికార్డులలో బతికి ఉన్న రైతులను చనిపోయినట్లు నమోదు చేసి ఆన్లైన్లో పై అధికారులకు పంపడం వలన రుణ మాఫీకి నోచుకోకపోవడం జరిగిందని పేర్కొన్నారు. అధికారుల తప్పిదంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. తప్పిదాలకు కార ణమైన సంబంధిత అధికారులపై ఉన్నతా ధికా రులు చర్యలు తీసుకోవాలని, రైతులకు రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా అధికా రులు స్పందించి అందించి రుణమాఫీ కానీ రైతులకు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వెంక టేశ్వర్ గౌడ్, ఆశన్న బత్తుల రాముడు, నవీన్, రా మన్ గౌడ్, గుమ్మడం సత్తి ,ఈశ్వరయ్య, శివరాజులు పాల్గొన్నారు.

శబ్ద కాలుష్యం లేకుండా నడుపుకోవాలి

• అదనపు కలెక్టర్ మోహన్‌రావు



బాలానగర్ : వాయు కాలుష్యం శబ్ద కాలుష్యం లేకుండా పరిశ్రమలు జరుపుకోవాలని అదనపు కలెక్టర్ మోహన్ రావు అన్నారు. సోమవారం బాలానగర్ మండల పరిధిలోని అప్పాజీపల్లిలో గల బీఎస్సీ పీఎల్ పరిశ్రమ పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మైనింగ్ ఏడి సంగీత వివిధగ్రామాల నుంచి సర్పంచులు ఎంపీటీసీలు పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. స్టోన్ పరిశ్రమ శబ్ద కాలుష్యం వాయు కాలుష్యం వస్తుందని అవి నిరోధించడానికి తగు చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ఊర్లోడుతో వెళ్తున్న టిప్పర్లను పరిశ్రమ యజమాని ఒకరు కరుణాకర్ మాట్లాడుతూ బిఎస్సిపిఎల్ 17 సంవత్సరాల నుండి నడుస్తుందని ఇక్కడ శబ్ద కాలుష్యం లేకుండా బ్లాస్టింగ్ చేస్తున్నామని వాయు కాలుష్యం వెళ్లకుండా మొక్కలు నాటామని ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆయన సభ దృష్టికి తెచ్చారు. అనంతరం సభ ముగిసిన అనంతరం స్థానిక యువకులు పరిశ్రమ నుండి శబ్ద కాలుష్యం వాయు కాలుష్యం రావటమే కాకుండా ఇక్కడి నుండి ఓవర్ లోడ్ తో వెళుతున్న టిప్పర్లతో అనేక ఇబ్బందులు పడుతున్నామని వాటిని తగ్గించాలని డిమాండ్ చేశారు దేవాలయాలకు పాఠశాలలకు మరవతులు పరిశ్రమ పరికరాలను ఎవరికి సమకూర్చారని అన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావాలి : యెన్నం



మహబూబ్‌నగర్: మహబూబ్‌నగర్ నియోజకవర్గంతో పాటు తెలంగాణలో మన బతుకులు మారాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పలు గ్రామాల్లోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి యెన్నం శ్రీనివాస్ రెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. గత పది సంవత్సరాల పాటు మహబూబ్‌నగర్ నియోజకవర్గం ప్రజల గోస నుంచి , కష్టాల నుంచి విముక్తి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నేడు మీ ముందుకు వచ్చిందని, ప్రతి వర్గానికి చెందిన కార్యకర్త , నాయకుల కృషి ఈ 25 రోజుల పాటు ఎంతైనా అవసరం అని, పార్టీని విజయ తీరాలకు చేర్చే భాధ్యత అందరిపైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి గారు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎన్ పి వెంకటేష్ గారు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ గారు, ఉమ్మడి జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ గారు, జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు సాయిబాబా గారు, ఉమ్మడి జిల్లా ఎస్టీ సెల్ వైస్ చైర్మన్ శేఖర్ నాయక్ గారు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్ గారు, ఎదిర (4వ వార్డు) మాజీ కౌన్సిలర్ శివశంకర్ గారు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కసిరెడ్డి సమక్షంలో ..

కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

కల్వకుర్తి టౌన్ : మండలంలోని మార్చాల గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారా యణరెడ్డి సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ ఎంపీటీసీ గొడుగు జలాల్, మాజీ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు వజ్ర లింగం, టీడీపీ సీనియర్ నాయకులు ఖాజా మైనో ద్దీన్, గౌసుద్దీన్, శ్రీనివాసులు తదితరులకు కసిరెడ్డి నారాయణరెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ ఎమ్మెల్యే వ్యవహార శైలీ నచ్చక అధికార పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్‌లో చేరుతు న్నారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు నిజాముద్దీన్, స్థానిక నాయకులు శ్రీధర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీశైలం, శశి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

